ఈవారం స'రసం'

ఇల్లూడుస్తూ టేబుల్ దగ్గర ఏదో రాసుకుంటున్న శ్రీధర్‌ను సమీపించింది మంగి 'అయ్యగోరూ! కాలెత్తండీ.. ఊడవాల...' అంటూ.

నవ్వు ముఖంతో తలెత్తాడు శ్రీధర్. "నాకు తెలియక అడుగుతున్నాను మంగీ! కాలెత్తమన్నావే... ఆ పని

భర్త సలక్షణంగా వున్నాడు. అయితే అతని సంపాదన కాస్తా తాగుడు, చీట్లపేకలకే సరిపోతుంటే

శ్రీధర్ స్వతహాగా పిరికివాడు. అయినా తన వాక్చాతుర్యంతో ఆపదలు గట్టెక్కడంలో అంత గట్టివాడు

# మన బంగారం మంచిదయితే

—వి.ఎం.ఎస్. స్వాతి

ఆడాళ్ళదా! మగాళ్ళదా?"

అతని మాటల్లో చిలిపి అర్థం ఇట్టే పట్టేసింది మంగి.

'అయ్యగోరు శానా ఇదిగా మాట్టాడ్తారు...' బుగ్గల్లో సొట్టలు పడేలా కిసుక్కున నవ్వేసింది.

'అదే... ఆ అందమేనే చూస్తూ తట్టుకోలేకున్నాను...' ఆమెను పట్టుకోను చొరవగా చేతిని ముందుకు చాచాడు శ్రీధర్.

అదే సమయాన గదిలోకి ఊడిపడింది కస్తూరి.

"ఆ! ఆ! పని కానీవే మంగీ! ఆయనగారితో కబుర్లేమిటి? పనికన్నా ఇవే జాస్తవుతున్నాయే నీకు..." అమ్మగారు ఉరుముతుంటే అంతదాకా తాబేటి నడకలా పని చేస్తున్నదల్లా కుందేటి పరుగును లంకించుకుంది మంగి.

'కొంపదీసి కస్తూరి నా మాటలు కాని వినలేదు కదా! ఒకవేళ తన చెవిన పడుంటే నన్ను నిమ్మరసంలా పిండేస్తుంది బాబోయ్' శ్రీధర్‌కు లోలోపల రైళ్ళు పరుగెట్టాయి. పైకి మాత్రం ధీమాగా వున్నట్టుగా నటిస్తున్నా తేలు కుట్టిన దొంగ వాలకమే!

'పసివాడు పాపం! కాలెత్తేది ఎవరో తెలియదు... పైత్యమేమైనా చేసిందా, తట్టుకోలేకపోవడానికి? దాన్నెళ్ళనిచ్చి అవ్వడు చెప్తాగా మీ పని...' అతను భయపడినంతా అయింది. టేబుల్ సొరుగులో ఏదో వెదుకుతున్నట్టుగా నటిస్తూ లో గొంతుకలో సణిగింది కస్తూరి.

మంగికి పాతికేళ్ళుంటాయి.

తనిలా నాలుగిళ్ళలో పాచి పని చేసి పొట్ట గడుపుకుంటోంది.

పిల్లలింకా పుట్టలేదు.

తను పనిచేసే ఇళ్ళలో ఈ శ్రీధర్‌లా సరసోక్తులు, కొంటెచూపుల్లో దిట్టలైన ఒకరిద్దరు అడపా దడపా ఒంటిపై చెయ్యేసే రసికందాయంలోనే దురదృష్టవశాత్తు వాళ్ళ భార్యలు దొంగను పట్టేసే పోలీసుల్లా రంగంలో కొస్తున్నారు. ప్చ్! దొంగలు కారుస్తూ దగ్గరవ్వాలని చూసే మగవాళ్ళ మంచి అందినంత డబ్బు గుంజాలనే ఉద్దేశం తనకున్నా అవకాశాలు కలిసి వస్తుంటేనా?

'ఆ! ఒళ్ళొంచి కష్టించేదానికి ఒక్కిల్లు అనేముంది? వీళ్ళ భర్తలు మాత్రం మంచోళ్ళా ఏటి? నన్ను తప్పు పట్టను... ఈ కస్తూరమ్మో కనుక నోరు చేసుకుంటే పరువు రోడ్డు కీడ్చి ఇంకో ఇల్లు ఎతుక్కోనూ...'

ఈ ధీమాతో మగరాయుడిలా రొమ్ము విరుచుకుని చకచక పనిచేసుకుపోతున్న మంగిని కొరకొర చూసింది కస్తూరి.

'ఈ రోజుల్లో పని మనుషులు దొరకడం కష్టమై నిన్ను భరిస్తున్నానే తెంపరిదానా! లేకుంటే నీ తోకకు నిప్పంటించి ఇప్పుడే వీధిలోకి గెంటేద్దును! హు... అసలు నా బంగారం మంచిది కాదు. నిన్నని ఏం లాభంలే..." ఈ స్వగతంతో పన్లన్నీ చేసిన మంగి ఇల్లు వదిలింది లగాయతు భర్తమీదకు ధ్వజం ఎత్తింది తను.

కూడా.

భార్య నస ఓపిగ్గా భరిస్తూ 'నీ బాధ నబబే కస్తూరీ! దాని బరితెగించిన కట్టుబొట్టుకే మతి చలించిన నా నోటి దూలికే తప్పనడితే ఎలా? నువ్వంటే నాకెంత ప్రాణం! కలలోనైనా నీకు ద్రోహం తలపెట్టగలనా...ఛ!'

'చెయ్యి చాచి దాన్ని ముట్టుకోబోవడం నేను కళ్ళారా చూస్తేనే బుకాయిస్తున్నారే.. ఏదీ చూడకుంటే ఇంకెలా బుకాయిస్తారో? మీ మగజాతిని నమ్మనే కూడదు. ఎంతకైనా తగుదురు...'

'ఈవేళ ఆదివారం కావడం నా గ్రహచారం. ఇంట్లో వున్నానన్న మాటే కాని మనశ్శాంతెక్కడ? మధ్యాహ్నం నుంచి నన్ను వేపుకు తింటున్నా చాలలేదా?' రాత్రి పక్క ఎక్కినా ఆమె దరిచేరడం లేదన్న ఉక్రోషం.

'ఔను, పాపం! మీరేమో వంగనాచి తుంగబుద్ధి. నేనేమో అరిచే రక్కసిని! కుట్టేసి పొదిలో కూర్చున్న తేలులా వుంటారు. అదేమంటే వేపుకు తినడం... ఆడదానికే కాదండీ నీతుండాల్సింది. మగాడికీ వున్నవాడే ఆదర్శ దాంపత్యం...'

'ఈవిడ ఇంట్లో వుండగా ఛస్తే మంగికేసి చూడను! పన్నెత్తి మాట్లాడను. బుద్ధొచ్చింది...' స్వగతంతో లెంపలు వేసుకున్నాడు శ్రీధర్.

కుక్క తోక వంకర అంత తేలికగా సాఫీ కాదు. అలాగే పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతో కానీ పోదన్నట్టు శ్రీధర్ ఇంట్లోనే మంగిని చూడను, ఆమెతో మాట్లాడకూడదనుకున్నాడే కాని బయటేం అడ్డులేదని నిరూపించేలా ఈ సంఘటనకు రెండో రోజునే—

'ఏం మంగీ! మొన్నటి రోజున మా ఆవిడ కసుర్లకు నొచ్చుకున్నావా? దానికి కాస్త తల తిరుగుడులే. ఏమనుకోకు...' పలకరించాడు ఆమె మార్కెట్ దగ్గర తారసిల్లగానే.

'ఒళ్ళు తిరుగుడు మీలోనే ఎట్టుకోని ఆయమ్మకు లేని జబ్బు అంటకట్టడం ఎందుకు? ఏ పెళ్ళావూ తెలిసి మొగుణ్ణి పరాయి ఆడదానికి ఒగ్గెయ్యదు. అత్రనే కాపీ సమయం సందర్భం చూసే బుద్ది మీకు లేదనలు...' కిసుక్కున నవ్వేసింది మంగి.

'చేపల కోసమొచ్చినట్టున్నావు. ఎక్కువగా పట్టుకెళ్ళు. ఇదిగో ఇరవై రూపాయలు. వండుకుతిని శుభ్రంగా స్నానమాడ్డం మాత్రం మరచిపోకు. నాకు నీటి వాసన పడదు. డబుల్ కిళ్ళీ వేసుకో" కన్నుగీటాడు శ్రీధర్.

'మీ వరస సూత్తంటే రేత్రికి గుడిసెకి వచ్చేలా వుండారు. మా పోడు ముక్కలిరగతంతాడు. ఆరునెల్లు పైకి లేవవు. ఆడిది కనరత్తు ఒళ్ళు. జాగర్త! ఏదోటి సెప్పి నేనే బయటికొస్త. అనువైన సోటు సూడు...'

ఇతగాని బుద్ధి ఇలాంటిదనే బయటెక్కడైనా కొంటెచేష్టలతో కనిపిస్తే తక్షణమే తన చెవిన పడెయ్యమని కస్తూరి స్నేహితురాలొకామెకి చెప్పిపెట్టింది.

శ్రీధర్ ఖర్మకాలి ఆమె మార్కెట్‌లో ఏదో కొనడానికొచ్చింది.

మంగితో అయ్యగారి ఇకఇకలు, పకపకలు, పైన చెయ్యేసి మాట్లాడ్డాలు స్పష్టంగా చూడగలిగింది.

అటుపై ఇల్లు చేరిన శ్రీధర్‌కు తల వాచిపోయింది. ఇలాగే ఉపేక్షిస్తూపోతే మీరిద్దరూ ఏ లాడ్జిలోనో దొర్లుతున్నట్టు నా చెవిన పడేట్టుంది. రేపే చెప్పేస్తాను, దాన్నిక ఈ ఇంటికి రావొద్దని. అమ్మో! అమ్మో! నా అవస్థలేవో పడతాను. చాకిరీ అనుకుంటే ఈ ఘోరం మాటేమిటి?' కస్తూరి చెప్పినంత పనీ చేసింది.

'నన్ను తరివేయడంతో నీ సమస్య తీరిపోదు. ముందు మీ ఆయన బుద్ధిని సరిదిద్దుకోమ్మా! ఇకోసారి అడుసు తొక్కడని గారంటీ ఏదుంది?' మంగి వెళ్తూ చెప్పిన ఈ మాటా కరెక్టే.

ముందు ఈ గండం గడిస్తే తర్వాత చూసుకోవచ్చని భర్తకు అల్టిమేటం ఇచ్చింది కస్తూరి.

'మీకిదే లాస్ట్ వార్నింగ్! నేనే కావాలనుకుంటే ఇంకెక్కడా బోరియలు తవ్వకండి! ఇంత చెబుతున్నా బుద్ధి పోనిచ్చుకోకుంటే మా వుట్టింటికెళ్ళిపోవడం ఖాయం!'

ఆమె ఏ ముహూర్తాన ఈ మాటన్నదో కానీ అలాగే జరిగిపోయింది, భర్త చపలత్వం పోనిచ్చుకోక ఆఫీసులో లేడీ స్టెనోతో సరాగాలు ఓ క్లర్క్ పసిగట్టి అది కాస్తా తనకు చేరవేయడంతో.

అదే లేడీ స్టెనో కోసం ఆ క్లర్క్ గాలం వేస్తే చెప్పచ్చుకు కొట్టింది.

శ్రీధర్‌లో ఏం చూసి దరి చేరిందన్న జెలసీ అతనిది.

శ్రీధర్ ఇంటకొచ్చేసరికి భార్య వుట్టింటికెళ్ళిపోతున్నట్టు, ఇంక రావడమన్న ప్రసక్తే లేనట్టు ఉత్తరం రాసిపెట్టి మరీ వెళ్ళడం తన కంటపడింది.

దిగాలుగా కూర్చుండిపోయాడు.

మగవాడు బయట ఎంత చెడు తిరుగుళ్ళు తిరిగినా ఇంటికొచ్చేసరికి భార్య ఆదరణ చల్లని వెన్నెల లాంటిది. ఆమె అందగత్తె కాకపోయినా వేళకింత వండిపెట్టడం, భర్తకు ఒళ్ళు ఏ కాస్త బావోలేకపోయినా ఖంగారుపడిపోతూ చేసే సేవలు...

ఓహ్!

మగవాడికి స్త్రీ రూపాన భగవంతుడిచ్చినదే ఈ వరం. అలాంటి మధురాతిమధురవరాన్ని కాలదన్నుకున్న తనెంత మూర్ఖుడు.



ఇప్పుడెలా?

పశ్చాత్తాపంతో తను భార్యను చేరి ఆమె కాళ్ళావేళ్ళా పడి మన్నించమన్నా పంతం గల మనిషే. తిరిగొస్తుందన్న నమ్మకం లేదు.

ఊ కానీ... కాలమే పరిష్కరిస్తుంది.

హోటల్ తిండి పడక మాసం లోపునే వల్లపూసయ్యాడు తను.

భార్యను చేరుకుంటే కాని గత్యం తరం లేదన్న స్థితిలో అటు మళ్ళాడు.

'మీ అమ్మాయి నా తప్పులు చెప్పే వుంటుంది. నేనూ ఒప్పకుంటున్నాను.- అది గతం. ఇప్పుడు నేను మారిపో యాను. కస్తూరి లేనిదే నేను లేను. ఈ సత్యం ఆలస్యంగానైనా తెలుసుకు న్నాను. నన్ను క్షమించి మీ అమ్మాయిని నాతో కాపరానికి పంపండి!'

అత్తామామల ముందు దీనంగా మాట్లాడుతున్న అతన్ని చూసి 'అందితే జుట్టు. అందకపోతే కాళ్ళు!' కోపంగా పళ్ళు నూరింది కస్తూరి.

ఎంత చేసినా ఇంటి అల్లుడు!

ఆమె తల్లిదండ్రులు ఆదరించకేం చేస్తారు?

ఇంటింటా వున్నవే ఈ సమస్యలు..

ఆ రాత్రి స్నానం, భోజనాదుల య్యాక 'నా మాట విను కస్తూరీ! నీమీదొట్టు. జన్మలో ఏ పర స్త్రీనీ కన్నెత్తి చూడను...' చాలాసేపు బతి మలాడి, ఆమెచేత భంగపడి, చచ్చీ చెడీ మొత్తానికి ప్రసన్నురాలిని చేసుకో గలిగాడు శ్రీధర్.

అయితే మర్నాటి ఉదయాన్నే పొరు గింటి పదహారేళ్ళ స్టన్నింగ్ బ్యూటీ పెరట్లో బావిలో నీళ్ళు తోడుతుం డడం డాబా మీదినుంచి కన్నార్పకుండా చూస్తూ– ఈ బలహీనత వల్లనే తను ఇంత హీన స్థితికి వచ్చాడన్న సత్యం విస్మరించి ఆ ఏకాగ్రతలో భార్య వచ్చి వెనకనుంచి ఇదంతా గమనిస్తోందని తెలుసుకునే స్థితిలో వుంటేనా?

'ఎలుక తోలు తెచ్చి ఏడాది ఉతి కినా...' అన్న సుమతీ శతకం ఆమె స్మరణకు తెచ్చుకుంటూ నిట్టూర్చిందని వేరే చెప్పనవసరం లేదనుకుంటాము!

●

# పశ్చిమ దేశాల్లో తగ్గుతున్న టి.వి క్రేజ్



టి.వి. జీవన గమనంలో ప్రముఖ సాధ నంగా మారింది. ఇంట్లో టి.వి ఆన్ చేయగానే పిల్లాపెద్దా తేడా లేకుండా అందరూ టి.విని అతక్కుపోతున్నారు. రిమోట్ సిస్టం వలన ఎవరికి నచ్చిన ప్రోగ్రాంను వారు చూస్తున్నా రవి. మనదేశంలో టి.వి క్రేజీ నానాటికీ పెరుగుతున్నా, విదేశాలలో మాత్రం టి.విపై మోజు రానురాను సన్నగిల్లు తున్నది. పశ్చిమ దేశాల టి.వి. సంస్కృతిని మనం పుణికిపుచ్చుకున్నా, అక్కడ మాత్రం టి.వి వ్యతిరేకత బలపడుతోంది. ఏప్రిల్ 22 నుంచి 28 వరకు అమెరికన్లు "టి.వి టర్న్ ఆఫ్ వీక్"గా ప్రకటించారు.

అయితే టి.వి వల్ల జరిగే అనర్థాలను అక్కడ కొన్ని పత్రికలు, పుస్తకాలు, ఆర్గనైజేషన్లు కృషి సల్పుతున్నాయి. 'లైట్ డాట్' పేరిట మిస్ లోటస్ అనే ఆవిడ ఒక పత్రిక ప్రచురిస్తోంది. అందులో టి.వి వల్ల వచ్చే సమస్యలు, అనా రోగ్యాలు గూర్చి ప్రముఖంగా ప్రచురిస్తున్నారు. 'గెట్ ఎ లైఫ్' పేరుతో ఒక పుస్తకం ప్రచురి స్తున్నారు. వాషింగ్టన్‌లో "టి.వి ఫ్రీ అమెరికా" పేరుతో లాభాపేక్ష లేని ఒక ఆర్గనైజేషన్ టి.వి సంస్కృతికి వ్యతిరేకంగా పనిచేస్తోంది. ఇన్‌సో మ్నియా (నిద్రలేమి), డిప్రెషన్ (మాంద్యం), స్థూలకాయం, నిరక్షరాస్యత, అనవసర విని యోగం లాంటి అనేక దుర్లక్షణాలకు టి.విలే కారణమని వారి వాదన.

అమెరికాలో సగటున ఒక ఇంటిలో 2.5 టి.వి సెట్లున్నాయి. అదే మూడు సంవత్సరాల క్రితం వీటి సంఖ్య 2.25 సెట్లు. ఈ మూడు సంవత్సరాలలో టి.వి చూసే సమయం కొంత తగ్గింది. ప్రస్తుతం ఒక ప్రేక్షకుడు సగటున రోజుకు 3.7 గంటలు టి.వి చూస్తున్నాడు. అంటే సంవత్సరానికి 56 రోజులు. మొత్తం జీవితకాలంలో (అక్కడ సగటు జీవితకాలం 72 సంవత్సరాలు) 11 సంవత్సరాలు టి.వి చూస్తూ గడుపుతున్నారు. ఈ సమయాన్ని తగ్గించే లక్ష్యంతోనే టి.వి ఫ్రీ అమెరికా, లైట్ డాట్‌లు పనిచేస్తున్నాయి. ప్రోగ్రామ్స్ నాణ్యతపై కూడా వీరికి సందేహాలున్నాయి. గత నలభై సంవత్సరాలుగా టి.వి సాంకేతికంగా చాలా అభివృద్ధి చెందింది. టి.వి. సమాచారం, విద్యను ఎక్కువగా అందిస్తున్నా, హింస, సెక్స్‌లకు దూరం చేయలేకపోయింది అన్న విమర్శలు నానాటికీ పెరుగుతున్నాయి. అమె రికాలో 'టి.వి టర్న్ ఆఫ్ వీక్' 1995లోనే ప్రారంభించారు. ఈ సంవత్సరం నుంచి కెనడా, బ్రిటన్, డెన్మార్క్, ఆస్ట్రేలియా, న్యూజిలాం డ్‌లకు ఈ ఉద్యమం వ్యాపించింది. ఈ ప్రచారానికి అమెరికా మెడికల్ అసోసియేషన్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్, ది ప్రెసిడెంట్ కౌన్సిల్ ఆన్ ఫిజికల్ ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్, ది అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్, ది నేచురల్ రిసోర్స్ డిఫెన్స్ కౌన్సిల్ లాంటి అనేక సంస్థలు మద్దతునిస్తున్నాయి. 'టి.వి ఫ్రీ అమెరికా' స్కూళ్ళల్లో, చర్చిల్లో, బిజినెస్ వర్గాల్లో ఇంకా ఇతరత్రా ఈ "టి.వి. టర్న్ ఆఫ్ వీక్"లో పాల్గొనే వారి సంతకాలు సేకరిస్తోంది. గత సంవత్సరం నాలుగు మిలియన్ల మంది దీంట్లో పాల్గొన్నారట. ఇప్పుడు వారి సంఖ్య 5 మిలియన్లకు పెంచాలని కృషి చేస్తున్నారు. మనదేశంలోనేమో టి.వి సంస్కృతి రోజురో జుకూ పుంజుకుంటున్న నేపథ్యంలో, మళ్ళీ మనం పశ్చిమ దేశాల నుంచి టి.వి క్రేజీని తగ్గించుకోవడం నేర్చుకోవాలేమో!